రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:23 (శనివారం సాయంత్రం) సహర్: 5:02 (ఆదివారం ఉదయం)

కాలనీలోని సమస్యలను పరిష్కరించాలి

జన్నారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొనకల్ పంచాయతీ పరిధిలోని బుడగ జంగాల ఎస్సీ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకెరవి పేర్కొన్నారు. శుక్రవారం కాలనీలో పర్య టించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజలు రోజు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని కానీ వీరిని ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రోడ్లు, మురికి కాలువలు, తాగునీరు సమస్యలు ఉన్నాయని వీటిని పరిష్కరించాలని కోరారు. వర్షాకాలంలో వచ్చే వరదతో ఇండ్లు మునిగిపోకుండా కర కట్ట నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ఇక్కడి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడం శోచనీయమని, ఇండ్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్‌కుమార్, అశోక్, జయ, చంద్రకళ, వనతి, దీపిక ఉన్నారు.

గ్రామాల్లో పర్యటించిన డీపీవో

జన్నారం, మార్చి21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవుని గూడ, జన్నారం గ్రామాల్లో శుక్రవారం డీపీవో వెంకటేశ్వర్లు సందర్శిం చారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రతిరోజు పారిశుధ్య పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని, నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్లను వందశాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం పంచాయతీల రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో ఉమర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

రెక్కల కష్టం.. మిగిలింది నష్టం



చెన్నూరు మండలంలో ఆరబోసిన ఎండు మిరిచి పంట

- ఎండు మిర్చి క్వింటాల్‌కు 12వేలు
- భారీగా పడిపోయిన ధర
- చీడ, పీడల కారణంగా తగ్గిన దిగుబడి
- జిల్లాలో యాసంగిలో 178 ఎకరాల్లో పంట సాగు
- పెట్టుబడులు కూడా రావని రైతుల ఆందోళన

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)	దిగుబడి అంచనా (క్వింటాళ్లలో)
కాసిపేట	0.33	3.3
భీమిని	0.32	3.2
వేమనపల్లి	113.05	1695.75
చెన్నూర్	4.05	40.5
జైపూర్	20.11	201.1
కోటపల్లి	15.03	150.3
దండేపల్లి	1.10	11
హాజీపూర్	11.32	113.2
జన్నారం	6.11	61.1
లక్షెట్టిపేట	5.04	50.4

మంచిర్యాల, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పండు మిర్చి సాగుచేసిన జిల్లా రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి గణనీయంగా ధర పడిపోవడంతో పాటు చీడ,పీడల కారణంగా దిగుబడి తగ్గిపోవడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితులు నెలకొన్నాయి. యాసంగి సీజన్‌లో మిర్చి సాగు చేయగా గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు నష్టపోయే అవకాశాలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పంట దిగుబడి తగ్గిపోవడంతో నష్టాలు వాటిల్లుతాయనే ఆందోళనలో ఉన్నారు. భూములు కౌలుకు తీసుకొని సాగుచేసి నందున యజమానికి ఒప్పందం ప్రకారం కౌలు ధరలు చెల్లించా ల్సి ఉంది. ఓవైపు దిగుబడి తగ్గిపోవడం, మరోవైపు కౌలు ధరలు చెల్లించాల్సి రావడం, పెట్టుబడులు అ ధికంగా ఉన్నందున కౌలు రైతులు మరింత ఆందో ళన కలిగిస్తోంది. మార్కెట్‌లో ధర పడిపోవడం పె ట్టుబడులు పెరగడం వల్ల పండు మిర్చి సాగు చే సిన రైతులకు రూ. 3 నుంచి 4లక్షల వరకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయి.

క్వింటా ధర రూ. 12వేలు...

యాసంగి సీజన్‌కు సంబంధించి ఎండు మిర్చి ధర ఈ సంవత్సరం గణనీయంగా పడిపోయింది. క్వింటాలు సన్నరకం మిర్చి ధర రూ. 13వేలు, దొడ్డు రకం రూ. 11600ధరలు పలుకుతుండగా పెట్టుబడులు కూడ వచ్చే పరిస్థితులు కానరావడం లేదు. మిర్చి సాగుకోసం ఇంటిల్లిపాది కష్టపడ్డా ఫలితం లేకుండా పోతుందనే ఆందోళనలో రైతులు ఉన్నారు. గ త సంవత్సరం యాసంగిలో క్వింటాలు సన్నరకం ధ ర 22వేలు, దొడ్డు రకం 18వేలు పలికింది. ఈసీజన్‌లో క్వింటాలుపై గత సంవత్సరానికంటే రూ. 10వేల మేర ధరలు పడిపోయాయి.

దీంతో పంట సాగు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని మండలాల్లో పంట చేతికి రాగా మరికొన్ని మండలాల్లో కోత దశకు వచ్చాయి. ధర లేకపో వడంతో పంటను కొంతకాలం పాటు ఇండ్లలోనే నిల్వచేసే ఆలోచనలో రైతులు ఉన్నట్లు తెలుస్తోంది.

గణనీయంగా తగ్గిన దిగుబడి...

యాసంగి సాగులో ఎండు మిర్చి దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. చీడ పీడల కారణంగా జిల్లా వ్యాప్తంగా ఊహించినదానికంటే తక్కువ దిగుబడి రావడం గమనార్హం. మరోవైపు జిల్లాలో గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం పెరగడం కూడ ధర తగ్గడానికి..

(తరువాయి 7లో)

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోక్ పేర్కొన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అధికారులతోసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ నెల 31లోగా పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని, దీనిపై ప్రజలకు తెలియజేయాలన్నారు. రుసుములు చెల్లించిన వారికి పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ఆర్ఎస్ పథకంలో అర్హులైన వారు రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థులు

జన్నారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం మండల డిప్యూటి తహసీల్దార్ రామ్మోహన్‌రావుకు వినతి పత్రం అందించారు. ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు మనీష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో డిగ్రీ పరీక్ష కేంద్రం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు డ్రాపవుట్ అవుతున్నారని తెలిపారు. డిగ్రీ పరీక్ష కేంద్రం లక్షెట్టిపేటలో ఉండడంతో విద్యార్థులకు దూరాభారం అవుతుందన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. వెంటనే జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు వైష్ణవి, షహానా, అంజని, నవత, ఆర్య, అఖిల, ప్రత్యూష, సంఘవి, కావ్యాంజలి, హారిక, పద్మ పాల్గొన్నారు.

ఎస్టీపీపీ పవర్‌ప్లాంట్‌లో.. హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసనలు



మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ నాయకులు

జైపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శనివారం సర్వీసు బిల్డింగ్ వద్ద హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు సారయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా పరిష్కారానికి నోచుకోని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 2016 నుంచి ఫిక్స్‌డ్ కార్మికులకు బోనస్‌లు చెల్లించాలని, ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఐదేళ్లు నిండిన అన్‌స్కిల్డ్ కార్మికులకు స్కిల్డ్ ప్రమోషన్ కల్పించి సంబంధించి వేతనాలు చెల్లించాలన్నారు. మంచిర్యాల నుంచి వచ్చే కార్మికులకు, పెగడపల్లి, గంగిపెల్లి, ఎల్కంటి, టేకుమట్ల, ఇందారం మీదుగా విధులకు హాజరయ్యే కార్మికులకు ప్లాంటు లోపలి వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. నిరసన కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు.

ఈదురు గాలులు..రాళ్ల వర్షం

- నేలవాలిన మొక్కజొన్న పంట



లింగాపూర్ శివారులో దెబ్బతిన్న మొక్కజొన్న పంట

దండేపల్లి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలంలోని శుక్రవారం మధ్యహ్నం రాళ్ల వర్షంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో గంట పాటు ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు పడగళ్ల వర్షంతో దండేపల్లి మండలంలో పలు గ్రామాలోని మొక్కజొన్న పంటలతో పాటతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటింది. పంట నష్టంపై సర్వే చేపట్టి జగిరిన పంట నష్టంపై రైతులకు పరిహారం చెల్లించాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

మంచిర్యాల : జిల్లాలో శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో జనం కాస్త ఉపశమనం పొందారు. రోడ్లన్నీ జలమయంగా మారాయి.

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం పడగళ్ళతో కూడిన అకాల వర్షం కురిసింది. అక్క డక్కడా మామిడికాయలు నేలరాలాయి. ఉరుములు, ఈదురుగాలులతో వర్షం కురియడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

మందమర్రిటౌన్: మండలంలో శుక్రవారం రాత్రి వర్షం కురిసింది. ఈదురుగాలులతో కురిసిన ఈ వర్షానికి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ అకాల వర్షంతో చిన్నచితక వ్యాపారాలపై పడింది. పట్టణంలోని రామన్‌కాలనీ, రాజన్నల కాలనీ వద్ద రోడ్లన్ని జలమయం అయ్యాయి. వర్షం ప్రభావం మామిడిరైతులపై కూడ ప్రభావం పడింది.

పది ప్రశ్నపత్రం తారుమారు

- ఒకదానికి బదులు మరొకటి అందజేత
- రెండు గంటలు ఆలస్యంగా పరీక్ష
- విద్యార్థులకు అదనపు సమయం కేటాయింపు
- కలెక్టర్ కుమార్ దీపక్ సీరియస్
- ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్



పరీక్ష కేంద్రం వద్ద గుమిగూడిన విద్యార్థుల తల్లిదండ్రులు

మంచిర్యాల క్రైం, మార్చి21(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణంలో బాలుర పాఠశాలలో పదోతరగతి పరీక్షలో గందరగోళం నెలకొంది. విద్యార్థులకు శుక్రవారం తెలుగు పరీక్ష నిర్వహించాల్సి ఉండగా దానికి బదులు హిందీపేపర్‌కు సంబంధించిన బెండల్‌రావడంతో సంబంధిత అధికారులు అలర్ట్ అయ్యారు. ఒక్కో సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్న పత్రాన్ని ఒక్కో ట్రంకు పెట్టెలో ఉంచి వాటిని పోలీసు స్టేషన్‌లో భద్ర పరుస్తున్నారు. బాలుర పాఠశాలకు రావాల్సిన ట్రంకు పెట్టెలో తెలుగు ప్రశ్నాపత్రం బెండల్స్ బదులు రెండవ రోజు జరగాల్సిన హిందీ ప్రశ్నాపత్రం వచ్చింది. విషయం తెలుసుకున్న కలెక్టర్ కుమార్ దీపక్ పరీక్షా కేంద్రానికి చేరుకుని ఎస్సెస్సీ బోర్డు అధికారులకు సమాచారం అందించారు. తారుమారైన ప్రశ్నా పత్రాల బెండిల్‌ను సరిచేసేందుకు ఉన్నతాధికారుల అనుమ తితో పోలీసు స్టేషన్‌లో ఉంచిన ట్రంకు పెట్టెను సీల్‌తీసి ఈరోజు జరగాల్సిన తెలుగు ప్రశ్నాపత్రం బెండల్‌ను సెంటర్‌లో ఉన్న విద్యార్థులకు అందించేం దుకు చర్యలు తీసు కున్నారు. ఇందుకు సుమారు గంటన్నర సమయం పట్టింది. దీనితో ఉన్నతాధికారుల సూచన మేరకు రెండు గంటల అల స్యంగా పరీక్షను ప్రారంభించారు. 11.30 నిమి షాల నుంచి 2.30 గంటల వరకు సమయాన్ని కేటాయించారు. విద్యార్థులకు స్నా క్స్‌తో పాటు తాగునీటిని అందించారు. ఈ పరీక్షా కేంద్రంలో సుమారు8 200 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరయ్యారు.

నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు

కలెక్టర్ కుమార్ దీపక్

విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించిన పరీక్ష ముఖ్య పర్యవేక్షకులు మీర్ సత్తార్ అలీఖాన్, శాఖ అధికారి ఎస్ఆర్ పద్మలను సస్పెండ్ చేసినట్లు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తె లిపారు. ప్రశ్న పత్రాల బండిల్స్ తారు మారు అయినప్పటికీ ప్రభుత్వ సీల్‌తో పోలీసు స్టేషన్‌లో అలాగే భద్ర పరిచి ఉందన్నారు.

రెండు గంటలు ఆలస్యంగా ఇచ్చారు...

- బండారి గీతిక, విద్యార్థిని

పరీక్ష సమయంలో విద్యార్థులకు 9.30గంటలకు ప్రశ్నాపత్రం ఇవ్వాల్సి ఉండగా 2గంటలు ఆలస్యంగా ఇచ్చారు. కొంత ఆందోళనకు గురయ్యాను. అధికారు లు వచ్చి పేపర్ తారుమారు అయింది. అదనంగా 3 గంటల సమయాన్ని అందిస్తాము.

బొట్టు బొట్టు.. ఒడిసి పట్టు

- పడిపోతున్న భూగర్భ జలాలు...
- నీటి సంరక్షణే ప్రధానం
- నేడు ప్రపంచ జల దినోత్సవం...

7

పూర్వ వీఆర్వోల్లో ఆశలు

- ఉగాది నాటికి అమలులోకి 'భూభారతి'
- సొంత శాఖలోకి తీసుకుంటారని ప్రచారం

6

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం



మందమర్రి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

చెన్నూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈవో రాధాకృష్ణమూర్తి తెలిపారు. పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 673 మంది విద్యార్థులకు గాను ముగ్గురు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, సీఐ దేవేందర్‌రావు పరిశీలించారు.

నస్పూర్: నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. పట్టణంలో తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాల, సీసీసీ సింగరేణి హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్స్ ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఉదయం ఆయా కేంద్రాలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో చేరుకున్నారు. తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెప్పి హాల్‌లోకి పంపించారు.

జైపూర్ : జైపూర్ మండలం ఇందారంలోని ప్రభుత్వ పాఠశాల పరీక్ష కేంద్రంలో 102 మంది విద్యార్థులకు 97 మంది హాజరైనట్లు, జైపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల పరీక్ష కేంద్రంలో 251 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు.

తాండూర్: తాండూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో మొత్తం 220 మంది విద్యార్థులు హాజరు కాగా విద్యాభారతిలో 174 మంది హాజరైనట్లు ఎంఈవో మల్లేశం తెలిపారు. పరీక్ష కేంద్రాలను డీఈవో యాదయ్య సందర్శించారు. పరీక్ష కేంద్రాలను తాండూర్ సీఐ కుమారస్వామి, ఎస్ఐ కిరణ్‌కుమార్‌లు పరిశీలించి బందోబస్తును పర్యవేక్షించారు.

కోటపల్లి : కోటపల్లి కేంద్రంలో 192 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజరైనట్లు ఎంఈవో వెంకటేశ్వర్ తెలిపారు. పారుపల్లి పరీక్ష కేంద్రంలో 94 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ రాఘవేందర్‌రావు, ఎస్ఐ రాజేందర్, ఎంఈవో వెంకటేశ్వర్ పరిశీలించారు.

మందమర్రిరూరల్ : మందమర్రి మండలంలోని 5 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 913 మంది హాజరైనట్లు ఎంఈవో దత్తుమూర్తి తెలి పారు.

జన్నారం : మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలైన జన్నారంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 190 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 199, లిటిల్ హార్ట్స్ పాఠశాలలో 230 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను విద్యా సెక్టోరల్ అధికారి చౌదరి నేతృత్వంలోని ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులతో పాటు తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఎస్ఐ రాజవర్ధన్‌లు పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

వేమనపల్లి : మండలంలోని వేమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నీల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 177 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఎంఈవో పరిశీలించారు.

భీమారం : భీమారంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరీక్ష కేం ద్రంలో మొత్తం 131 మంది హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ స్వర్ణకుమారి తెలిపారు.

కాసిపేట: కాసిపేట మోడల్ స్కూల్, మల్కేపల్లిలోని ఆశ్రమ పాఠశాల, దేవాపూర్‌లోని డీఏవీ పాఠశాల పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలో మొత్తం 381 మంది విద్యార్థులకు 379 మంది ప రీక్షలు రాయగా ఇద్దరు గైర్హాజరయ్యారు.

●గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయమైన పదవ తరగతి తరగతి విద్యార్థి శ్రీరాముల దీపక్ శుక్రవారం పరీక్షకు హాజరయ్యాడు. దీపక్ కాసిపేట మండలంలోని ధర్మారావుపేటలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు.

మందమర్రిటౌన్ : పట్టణంలో పదవ తరగతి పరీక్షల సిబ్బంది విద్యార్థులను గేటు వద్ద తనిఖీ చేసి లోపలికి పంపించారు. మందమర్రిలోని కార్మెల్ పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎస్ఐ రాజశేఖర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు.

లక్షెట్టిపేట: మొదటి రోజు మూడు సెంటర్లలో మొత్తం 614మంది విద్యార్థులకు 613మంది హాజరయ్యారు. పట్టణ ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.

భీమిని: పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. భీమిని ఉన్నత పాఠశాలలో భీమిని, వీగాం, వెంకటాపూర్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా మొదటి రోజు 95 మంది హాజరైనట్లు సూపరింటెండెంట్ రమేష్, డిపార్టుమెంట్ అధికారి జాడి రమేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ బికర్ణదాస్, ఎస్ఐ విజయ్‌కుమార్ పరిశీలించారు.

దండేపల్లి: మండలంలోని మొత్తం 357 విద్యార్థులు పరీక్ష రాశారు. తెలుగు పరీక్షకు దండేపల్లి పరీక్ష కేంద్రంలో159 మంది విద్యార్థులు హాజరయ్యారు. లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో 198 మంది పరీక్ష రాశారు పరీక్షలను ప్రకడ్బందీగా నిర్వహించిన్నట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్స్ రాజన్న, అజయ్‌కుమార్ వెల్లడించారు. పరీక్ష కేంద్రాలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ బృందం సభ్యులతో పాటు ఎంఈవో దుర్గం చిన్నయ్య సందర్శించారు.

వేసవిలో పశువుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

కార్తీక్. రెబ్బెన పశువైద్యాధికారి



ఆంధ్రజ్యోతి: వేసవిలో పశువుల రక్షణకు రైతులు తీసుకోవల్సిన చర్యలు ఏంటి?

పశువైద్యాధికారి: వేసవిలో పశువులకు ఆహార విషయంలో దృష్టి సారించాలి. ఎక్కువ గా దాణా మిశ్రమాన్ని అందించాలి. దీని వల్ల పశువులు బలహీనంగా మారవు. డీహైడ్రేషన్ వల్ల పశువులు ఎక్కువ దాహానికి గురవుతాయి. పరిశుభ్రమైన నీటిని తాగించేందుకు చర్యలు తీసుకోవాలి.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: వేసవిలో పశువులు ఎండబారిన పడకుండా ఏం చర్యలు తీసుకోవాలి?

పశువైద్యాధికారి: వేసవిలో పశువులను ఎండలో మేతకు తీసుకెళ్లొద్దు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే పశువులను మేతకు తీసుకెళ్లాలి. ఎండ బారిన పడకుండా పశువులను చెట్ల నీడలో, పాకల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: పశుగ్రాసం కొరత ఉన్నందున రైతులు ఏం చర్యలు తీసుకోవాలి?

పశువైద్యాధికారి: పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఎస్ఎస్‌జీ రకం జొన్న విత్తనాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. నీటి సౌకర్యం లేకపోయినా ఆరుతడితోనే పంట ఏపుగా పెరుగుతుంది. 50 రోజుల్లోనే పశుగ్రాసం చేతికొస్తుంది. పచ్చిగడ్డిని ముక్కలు ముక్కలుగా వేసి దాణా గేదెలకు పెట్టడం వల్ల మంచి పాల దిగుబడి వస్తుంది. అలాగే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

- రెబ్బెన, ఆంధ్రజ్యోతి

పూర్వ వీఆర్వోల్లో ఆశలు

- ఉగాది నాటికి అమలులోకి 'భూభారతి'
- సొంత శాఖలోకి తీసుకుంటారని ప్రచారం
- ఉమ్మడి జిల్లాలో 542 మంది ఎదురుచూపులు



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామని చెబుతున్న భూభారతిలో తమను తీసుకునే అవకాశం ఉందని పూర్వ వీఆర్వోలు ఆశతో వేచి చూస్తున్నారు. గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వమైనా సముచిత స్థానం కల్పిస్తుందని భావిస్తున్నారు.

పెంచికలపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుంచి ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో మళ్లీ తాము సొంత శాఖ అయిన రెవెన్యూలోకి వెళ్తామని పూర్వ వీఆర్వోల ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 542 మంది పూర్వ వీఆర్వోలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెవెన్యూ గ్రామాలు 215 ఉన్నాయి. ఇందులో 103 మంది పూర్వ వీర్వోలు పని చేసేవారు. గత ప్రభుత్వం నడంబరు 19, 2020న వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. 2022 జూలై 23న వీఆర్వోలను ఇతర శాఖలో, ప్రభుత్వ రంగ సంస్థల్లో సర్దుబాటు చేసింది. ఆ సమయాన జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ లేక జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కలిగిన వీఆర్వోలను అటెండర్, స్వీపర్, కామాటి, కుక్, తోటమాలి, జీపు డ్రైవర్, రికార్డు కీప్, రికార్డు అసిస్టెంట్, వార్డు అధికారి, సీనియర్ స్టెనో, జూనియర్ స్టెనో తదితర పోస్టుల్లో సద్దుబాటు చేశారు. తమకు సరైన స్థాయి పోస్టులు లేక ఆశించిన గౌరవం కూడా లభించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.

మళ్లీ ఇన్నాళ్లకు..

కొత్త ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొస్తామని చెబుతుండగా పూర్వ వీఆర్వోల్లో మళ్లీ ఆశలు రేకెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని చెబుతున్న క్రమంలో వీఆర్వోలు 5000 మందిని తిరిగి ఈ పోస్టుల్లోకి తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫలితంగా పూర్వ వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి తీసుకోనుండగా మరికొందరు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతిలో విధులు నిర్వర్తించే వారికి గ్రామ పరిపాలన అధికారి (జీపీఏ) లేదా విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(వీఏవో) పేరు పెట్టే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉగాది నాటికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గ్రామ స్థాయిలో వీఆర్వోలు కీలకం కానున్నందున జీపీఏ అనే పేరు ఖారు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఈ సమస్యలు పరిష్కరిస్తే..

తమను ఇతర శాఖల్లో సరుబాటు చేయడంతో సర్వీస్ రక్షణతో పాటు పదోన్నతులు కోల్పోయామని వీఆర్వోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఇంక్రిమెంట్లు కోల్పోయామని నేటికి సర్వీస్ క్రమబద్ధీకరణ జరగలేదని, ప్రొబేషనరీ పీరియడ్ ఖరారు చేయడం లేదనే వాదన ఉంది. ఆసిఫాబాద్ జిల్లాలో వివిధ శాఖలో సర్దుబాటు చేసిన వీఆర్వో కొన్ని శాఖల్లో సక్రమంగా వేతనాలు కూడా అందడం లేదని చెబుతున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఇటీవల రెవెన్యూ అసోసియేషన్‌తో కలిసి పూర్వ వీఆర్వోలు సమావేశమయ్యారు. భూ భారతిలో అవకాశం కల్పించడమే కాక ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయనను కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి..

షేక్ సుభాన్, పూర్వ వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు



రాష్ట్ర ప్రభుత్వం భూ భారతిని తీసుకు వచ్చి అప్పగించి ప్రతి పనిని బాధ్యతగా నిర్వర్తిస్తాం. కానీ మా సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోవడంతో పాటు కామన్ సీనియారిటీ ద్వారా పదోన్న తులు వర్తింపజేయాలి. ప్రతీ గ్రామానికి ఒక సహాయకుడిని నియమిస్తే క్షేత్ర స్థాయిలో పాలన సులువుగా సాగే అవకాశం ఉంది.


మంత్రి పి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న పూర్వ వీఆర్వోలు(ఫైల్)

కెనాల్‌లో పడి విద్యార్థి మృతి


అరవింద్(ఫైల్)

జన్నారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన వాసాల అరవింద్(20) అనే విద్యార్థి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం తుమ్మపెల్లి సమీపంలోని కాకతీయ కెనాల్‌లో పడి మృతిచెందాడు. అరవింద్ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతన్నాడు. ఈ నెల 19న బయటకు వెళ్లాడు. హాస్టల్‌కు రాకపోవ డం, స్వగ్రా మానికి కూడా వెళ్లకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం హుజూరాబాద్ మండలం తుమ్మపల్లి సమీపంలోని కాకతీయ కెనాల్‌లో మృతదేహం లభించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచగా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెళ్లి అరవింద్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. అరవింద్ గ్రామంలోని అందరితో కలిసి మెలిసి ఉండడంతో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. చేతికంది వచ్చిన కొడుకు మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

మావోయిస్టు మాజీ నేత హుస్సేన్‌కు బెయిల్ మంజూరు

జమ్మికుంట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంటకు చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు, సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) వ్యవస్థాపకుల్లో ఒకరైన మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్, అలియాస్ రమాకాంత్‌కు శుక్రవారం బెయిల్ మంజూరు అయింది. 2024 జూలై 8న జమ్మికుంటలో తెల్లవారుజామున మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ పోలీస్‌లు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మరో రెండు కేసులు నమోదు అయ్యాయి. బెయిల్ మంజూరు కావడంతో శనివారం జైలు నుంచి బయటకు రానున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

భీమారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోడు వాగు సమీపంలో వ్యాన్, కేటీఎం బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో మోటర్‌సైకిల్‌పై వెళ్తున్న అఖిల్‌ఖాన్, కోకా మధుకర్ అనే వ్యక్తులకు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను 108 లో మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల నుంచి చెన్నూరు వైపు వెళ్తున్న వ్యాన్, సిరొంచ నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న బైక్ జోడు వాగు సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు అదుపు తప్పి కిందపడడంతో తీవ్రగాయాలు పాలయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. వ్యాన్‌తో పాటు బైక్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

అల్లుడిపై మామ, బావమరిది దాడి..

- తీవ్ర గాయాలతో మృతి


లక్ష్మణ్(ఫైల్)

కన్నెపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన చదువుల లక్ష్మణ్ (35)పై మామ, బావమరిది దాడి చేయడంతో తీవ్ర గాయాలై మృతిచెందినట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మణ్‌కు అతడి భార్య రోజా అలియాస్ సమతకు కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం దంపతులు గొడవ పడుతుండగా రోజా తండ్రి పార్వతి రాజేశం, తమ్ముడు పార్వతి అనిల్‌లు వచ్చి ఎందుకు గొడవ పడుతున్నావని లక్ష్మణ్‌పై దాడికి పాల్పడ్డారు. లక్ష్మణ్‌ను చేతులతో కొడు తూ పైకి లేపి కింద పడేయడంతో తీవ్ర గాయాలపాలై లక్ష్మణ్ అక్కడి కక్కడే మృతిచెందినట్లు తెలిపారు. తాండూర్ సీఐ కుమారస్వామి మృత దేహాన్ని పరిశీలించి పంచానామా నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

మందమర్రిరూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపూర్ పట్టణంలోని రాంనగర్‌లో నివసించే అడ్లకొండ శ్రీకాంత్(32) అనే వ్యక్తి శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కుటుంబీకులు ఇంట్లో ఎవరు లేని సమయంలో శ్రీకాంత్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఊరికి వెళ్లి వచ్చిన కుటుంబీకులు శుక్రవారం ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే ఉరేసుకుని మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. శ్రీకాంత్ ఓ కంపెనీలో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నాడు. తన చావుకు ముగ్గురు వ్యక్తులు కారణమని, డబ్బుల విషయంలో టార్చర్ చేయడం వల్లనే చనిపోతున్నానని పేర్కొంటూ శ్రీకాంత్ లెటర్ రాసి పెట్టాడని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఈదురుగాలులు.. వర్షం


చింతలమానేపల్లిలో నేలరాలిన మామిడి కాయలు

ఆసిఫాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆసిఫాబాద్ పట్టణంలో ఈదురుగాలులతో కూడిన చిరు జల్లులు కురిశాయి. కాగజ్‌నగర్ పట్టణంలో ఈదురు గాలుల తీవ్రతకు భారీ వృక్షాలు నేలకొరిగాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని నవ్‌గామ్ బస్తీలో ఇంటి గోడ కూలి దౌలత్(65) అనే వృద్ధుడు తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఫారెస్టు కార్యాలయం నుంచి ఎస్పీఎం గేటు వరకు చెట్లు విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. కన్యకాపరమేశ్వరి ఆలయ సమీపంలో విద్యుత్ స్తంభం విరిగి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. బాలాజీ నగర్, ద్వారకానగర్‌లో ఇంటి గోడలు విరిగి పడ్డాయి. పోచమ్మ ఆలయ ఆవరణలో ఉన్న భారీ రావి చెట్టు నేలకొరిగింది. కౌటాల మండలంలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. చింతలమానేపల్లి మండలంలో ఈదురుగాలుల బీభత్సానికి మామిడి కాయలు రాలాయి. దహెగాం మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురువడంతో రోడ్లన్ని బురదమయంగా మారాయి. రెబ్బెన మండలంలో ఈదురుగాలలకు చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. మండల కేంద్రంలోని షెడ్డు రేకులు లేచి పోయాయి. పెంచికలపేట, వాంకిడి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది.


కాగజ్‌నగర్‌లో కూలిన ఇంటి గోడ


కాగజ్‌నగర్‌లో విరిగి పడిన విద్యుత్ స్తంభం


కౌటాలలో విరిగి పడిన చెట్టు

పరీక్షా కేంద్రం పరిశీలన


ఆసిఫాబాద్‌లో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల కోసం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 6,560 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా మొదటి రోజు 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల కోసం ఫర్నీచర్ ఫ్యాన్లు వెలుతురు, తాగునీరు, పారిశుధ్యం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య, ఆరోగ్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్టీసీ ద్వారా పరీక్షా సమయానికి బస్సులు నడిపిస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. అలాగే పట్టణంలోని గిరిజన సాంఘీక సంక్షేమ శాఖ బాలికల పాఠశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సందర్శించారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్, సీఐ రవీందర్ తదితరలు ఉన్నారు. పరీక్షా కేంద్రాలను సహాయ కమిషనర్ ఉదయ్‌బాబు, ఇన్విజిలేటర్లు పరిశీలించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

బెజ్జూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. బెజ్జూరు మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన గేడెం వెంకటి(45) ఈ నెల 9న ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంకటిని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికుల ఇబ్బందులు

కాగజ్‌నగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో పౌరసరఫరాలు, హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాల్గొవ మహాసభల సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. 44 కార్మిక చట్టాలను విడదిసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కోడ్ తయారు చేసిందన్నారు. ఈ నాలుగు కోడ్‌ల విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పౌరసరఫరాలు, హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బోగే ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య సంస్థ పౌరసరఫరాల కార్పొరేషన్‌లో హమాలిలు, స్వీపర్లు, దినసరి కూలీల కంటే దారుణమైన పరిస్థితులో పని చేస్తున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుంటే కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని అన్నారు. పోరాటతోనే సమస్యలు పరిష్కారమవుతాయని పిలుపునిచ్చారు. కార్మికులు తమ డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడాలన్నారు. పోరటాలకు ఏఐటీయూసీ మద్దతు ఎల్లా వేళలా ఇస్తుందని తెలిపారు. మహాసభలో ఏఐటీయూసీ నాయకులు దివాకర్, సుధాకర్, బుదాజి, దత్తు, సత్యనారాయణ, శంకర్, కొమురక్క, అమృత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు

ఉద్యోగుల కృషి అభినందనీయం

శ్రీరాంపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తి సాధనకు ఉద్యోగులు చేసిన కృషి అభినందనీయమని జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. జీఎం కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడారు. ఆర్కే-5, ఆర్కే-6, ఆర్కే-న్యూటెక్, శ్రీరాంపూర్ సీహెచ్‌పీకి చెందిన ఉద్యోగులు ఫిబ్రవరి నెలలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుక న్నారని అన్నారు. 22 మస్టర్లు ఉన్న ఆర్కే-5 ఉద్యోగులకు 1,500ల రూపాయలు, ఆర్కే-6 ఉద్యోగులకు 1,700ల రూపాయలు, ఆర్కే-న్యూటెక్ ఉద్యోగులకు 1,200ల రూపాయలు, శ్రీరాంపూర్ సీహెచ్‌పీ ఉద్యోగులకు 2,200ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమచే యనున్నట్లు చెప్పారు. మిగతా గనుల ఉద్యోగులు ఉత్పత్తి సాధించి, స్పెషల్ ఇన్సెంటివ్ పొందాలని సూచించారు. ఉద్యోగులు సంస్థ మనుగడకు పాటుపడాలని జీఎం శ్రీనివాస్ కోరారు.

ఎస్టీపీపీలో చండీయాగం

జైపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీపీలోని మైసమ్మ తల్లి దేవాలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం చండీ యాగం ఘనంగా నిర్వహించారు. ఈ యాగంలో ఎస్టీపీపీ ఇన్‌చార్జీ ఈడీ శ్రీనివాసులు దంపతులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, అధికారులు జేఎన్ సింగ్, ప్రసాద్, మురళీధర్, మదన్‌మోహన్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి గైర్హాజరీ ఉద్యోగులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): జీఎం కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి గైర్హాజరీ ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీజీఎం(పర్సనల్) అరవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024లో 100 మస్టర్లకంటే తక్కువ చేసివారికి, ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరుకు 30 మస్టర్లు కూడా చేయని వారు తప్పనిసరిగా తమ కుటుంబ సభ్యులతో హాజరు కావాలని సూచించారు. 25న ఐకే-1ఏ, ఐకే ఓసీపీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్, టింబర్‌యార్డు, 26న ఎస్ఆర్‌పీ ఓసీపీ, జీఎం కార్యాలయం, ఎస్ అండ్ పీసీ, ఆర్కే-8 డిస్పెన్సరీ, నస్పూర్ డిస్పెన్సరీ ఉద్యోగులకు కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు. 27న ఎస్ఆర్‌పీ-1, ఎస్ఆర్‌పీ-3, 28న ఆర్కే-7, ఆర్కే-న్యూటెక్, 29న ఆర్కే-5, ఆర్కే-6, సీహెచ్‌పీ ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సహేతుక కారణాలతో హాజరై ఉద్యోగాలను కాపాడుకోవాలని కోరారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరై సంస్థ పురోగతి పాటు పడాలని కోరారు.



బీసీల ఐక్యతతోనే లైజన్ అధికారి నియామకం


ఎస్ఓ టు జీఎంను సన్మానిస్తున్న ఉద్యోగులు

శ్రీరాంపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో బీసీ ఉద్యోగుల ఐక్యతతోనే లైజన్ అధికారి నియామకం జరిగిందని సింగరేణి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. బీసీ లైజన్ అధికారిగా ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ నియమితులైన సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఐటీ మేనేజర్ శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, సీనియర్ అండర్ మేనేజర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

జన్నారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం లక్ష్మీనారాయణను శుక్రవారం నేతకాని సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నేతకాన్ని కులాన్ని గుర్తించి మండల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దుర్గం లక్ష్మీనారాయణను నియమించడం అభినందనీయమన్నారు. అలాగే ప్రభుత్వం నేతకాని కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్, రాజమల్లు, రత్నం లక్ష్మణ్, జాడి వెంకటయ్య, బండారి స్వామి పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

వేమనపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) :మండలంలో రూ. 80 లక్షల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో శుక్రవారం రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు మండల మాజీ జెడ్పీటీసీ సంతోష్‌కుమార్ తెలిపారు. కేతనపల్లి, గొర్లపల్లి, దస్నాపూర్, సుపుటం, వేమనపల్లి గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. పనులను వర్షాకాలంలో పూర్తి చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, రాజన్న, వెంకటేశం, మధుసూదన్, వినోద్‌రెడ్డి, లింగాగౌడ్, దుర్గయ్య, బాపు, రాజేష్, తిరుపతి, శేఖర్, సాయి, బాపు, రమేష్, శ్రీనివాస్, రమేష్, కిష్టయ్య, మహేష్, రవీందర్ పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

బెల్లంపల్లి, మార్చి21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పలు పార్టీలకు సంబంధించిన నాయకులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిరాం సింగ్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. బొల్లు మల్లయ్య, చింతల రమేశ్, నారాయణ, ఎండీ అస్గర్ పాషా పాల్గొన్నారు.



సీతారాంపల్లి వద్ద బోసిపోయి కనిపిస్తున్న గోదావరి నది

బొట్టు బొట్టు.. ఒడిసి పట్టు

- పడిపోతున్న భూగర్భ జలాలు...
- నీటి సంరక్షణే ప్రధానం...
- నేడు ప్రపంచ జల దినోత్సవం...

నస్పూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరుల సమీప ప్రాంతాల్లో విలసిల్లాయి. చరిత్రంతా కూడా జలవనరులతోనే ముడిపడి ఉన్నది. జీవం నీటితోనే మొదలై ప్రకృతి నీటితోనే నడుస్తోంది. ఏ అభివృద్ధి జరగాలన్నా నీటి వనరులు అవసరం. నీటివనరులను వృథా చేయడంతో పాటు కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నారు. లక్షలాది మంది దాహంతో తల్లడిల్లు తుంటే ఆ నీటి వనరులను నేల పాలు చేయడం, వ్యర్థాలతో కలుషితం చేస్తూ తాగడానికి వీల్లేకుండా తయారు అవుతున్నాయి. ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం జరుపుకుంటున్నారు. భూగర్భ జలాల ప్రాముఖ్యతపై దృష్టి సారించి అధిక దోపిడీ గురించి అవగాహన కల్పించడమే థీమ్ లక్ష్యం. ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా...

వాన నీటిని ఒడిసిపడితేనే...

వర్షాకాలంలో కురిసిన వాన నీరు వరద రూపం లో డ్రైనేజీల ద్వారా ప్రవహిస్తోంది. కాంక్రీటు, ప్లాస్టి క్ వ్యవస్థ పెరిగిపోవడంతో నీటిని నిల్వ చేసి భూ గర్భంలోకి ఇంకే పరిస్థితి లేకుండా పోతున్నది. నీటి సంరక్షణ వ్యవస్థను చిన్నాభిన్నం చేయడం, చెరువులు, కుంటలను అక్రమించి నాశనం చేయడమే ప్రధాన కారణాలవుతున్నాయి. మానవ తప్పిదాల కారణంగా భూగర్భ జలమట్టం పాతాళంలోకి పడి పోవడం మొదలైంది. కురిసిన వర్ష పు నీటిని ఒడిసి పడితేనే భూగర్భ జలం కూడా బ్యాంకుల్లో దాచే ధనం లాంటిది అవుతుందనే విషయాన్ని ప్రజలకు అధికార యంత్రాంగం విడమరిచి చెప్పలేక పోతున్నది.

దీంతో వేసవి ఎండలు ముదురు తున్నా కొద్ది భూగర్భ జలసంపద దిగువకు పడి పోతోంది. పంటల సాగు, పరిశ్రమల అవసరాలకు విచ్చలవిడిగా నీటిని వాడే స్తున్నారు. వేసవి ఎండలు మరింత ముదురుతున్న నేపథ్యంలో ముమ్మందు గడ్డు పరిస్థితులు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, బావులల్లో నీరు అడుగంటి పోయింది. నీటిని సంరక్షించి వినియోగించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

వర్షాకాలం బొట్టుబొట్టును ఒడిసి పట్టి సంరక్షించుకోవాల్సి ఉన్న దానిపై దృష్టి సారించక పోవడం, వర్షపు నీటిని వృథాగా తరలి పోవడం, ఇష్టానుసారంగా బోర్లు వేసి భూగర్భ జలాలను తోడేయడం, నీటిని వృథా చేయకుండా సంరక్షించే పద్ధతులపై దృష్టి లేకపోవడం మూలంగా నీటి సమస్యను ఎదుర్కొవాల్సివస్తోంది.



గతంలో ఇలా..

లోలోతుకు జలం..

ఇప్పటికే ఎండల తీవ్రత పెరగడంతో పాటు యాసంగి సాగు పెరగడంతో భూగర్భ జల సంపద పాతాళానికి పడిపోవడానికి కారణమైయ్యాయి. జిల్లాలో భూగర్భ జలాలను నిల్వలను అంచనా వేయడానికి పిజియో మీటర్ల ద్వారా జల వివరాలను సంబంధిత శాఖ సేకరిస్తుంది. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలను కొలువడానికి 25 ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. భూగర్భ జలాలు గత డిసెంబరులో జిల్లా వ్యాప్తంగా సగటు 5.44 మీటర్లు ఉండగా జనవరి నాటికి 5.95 మీటర్లకు పడిపోయింది. ఫిబ్రవరిలో సగటు 6.63 మీటర్ల దిగువకు భూగర్భ జలాలు పడిపోయాయి.

ఫిబ్రవరి నాటికి జిల్లాలో ఆయా ప్రాంతాల్లో జలాల దిగువకు పడిపోయిన వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంపల్లిలో 15.03 మీటర్లు, రాంపూర్‌లో 2.22 మీటర్లు, చెన్నూరు-6.89, కొమ్మెర-1.59, మ్యాదరి పేట- 4.49, హాజీపూర్-4.42, జైపూర్-3.23, కుందారం-18.19 మీటర్లు, ఇందనపల్లి- 4.31, జన్కాపూర్-0.01, కొండపూర్-3.81, కోటపల్లి-16.59, లక్సెటిపేట-1.54, మందమర్రి-4.55, పొన్నారం-12.73, నెన్నెల-5.41 తాండూరు-15.12, నీల్వాయి-0.37, జన్నారం-5.84 తపాల్‌పూర్ -2.92, భీమారం-8.44, మంచిర్యాల-7.02, నస్పూర్- 9.95, లక్ష్మీపూర్-4.50, నాయకిన్‌పేట-6.56 మీటర్ల దిగువకు జలాలు పడిపోయాయి.

నీటి పొదుపుపై అవగాహన ...

వృథాగా పరుగులెత్తే వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించే ప్రయత్నం చేస్తే అలా దాచిన నీటిని అవసరమైన సమయంలో తోడుకునే అవకాశం ఏర్పడుతుందని ప్రజలకు అవగాహన చేయాల్సిన వరం ఉన్నది. వాన నీటి పొదుపు చేసే ఇంకుడు గుంతలపై ని ర్లక్ష్యం కొనసాగుతున్నందున భూగర్భ జల సంపద పెరగక పోవడానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఇష్టం వచ్చినట్లు బోర్లు వేస్తూ భూ పొరలకు తూట్లు పొడిచి నీటిని ఇష్టానుసారంగా తోడేస్తున్నారు. గృహాలను నిర్మించుకునే సమయంలో ఇంటి పరిసరాల్లో పడే వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించడానికి ఇంకుడు గుంతలను ఏర్పాటుపై ప్రజల్లో చైతన్యం తేవాలి. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలే శరణ్యమని అవగాహన కల్పించాలి.

రెక్కల కష్టం..మిగిలింది నష్టం

(5వ పేజీ తరువాయి)

కారణమనే అభిప్రాయాలు వ్య క్తమవుతున్నాయి. జిల్లాలో యాసంగి సీజన్‌లో ఎండు మిర్చి 178.26 ఎకరాల్లో సాగు చేయగా మొత్తం 2329 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. జిల్లాలో వివిధ మండలాల్లో సాగైన పంట వివరాలు ఇలా ఉన్నాయి.

దిగుబడి బాగా తగ్గిపోయింది..

రమేశ్‌గౌడ్, వేమనపల్లి మండలం ముల్కలపేట



గత సంవత్సరం కన్న ఈసారి మిర్చి దిగుబడి గణనీయంగా తగ్గి పోయింది. ఎకరానికి 20క్వింటాళ్లు దిగుబడి రావాల్సిన పంట కేవలం 6 నుంచి 7క్వింటాళ్ల మాత్రమే వచ్చింది. చీడ, పీడల ప్రభావం వల్ల దిగుబడి తగ్గింది. దీనికి తోడు ధర కూడ ఆశాజనకంగా లేదు. పెట్టు బడులు వచ్చే పరిస్థితి కూడలేదు. ఐదు ఎకరాల్లో మిర్చి పంట సాగు చేయగా రూ. 4లక్షల పై చిలుకు ఖర్చు అయింది. దిగుబడి 200 క్వింటాళ్ల రావాల్సి ఉండగా 50 క్వింటాళ్ల మాత్రమే వచ్చింది.

రూ.4లక్షల నష్టం వచ్చింది..

రాజాగౌడ్, కోటపల్లి మండలం కొల్లూరు



యాసంగిలో సాగు చేసిన మిర్చి పంట కారణంగా దాదాపు రూ. 4 వేల పైచిలుకు నష్టం వాటిల్లింది. నాలుగు ఎకరాల్లో పంట సాగు చేయగా దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. దీంతో సాగు ఖర్చులు కూడ వచ్చేలా లేవు. ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంట సాగు చేస్తే రెక్కల కష్టమే మిగిలింది. దీనికి తోడు ఈ సారి సన్నరకాన్ని క్వింటాల్‌కు రూ. 11,600కే విక్రయించి నందున పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. మిర్చి రైతులను ప్రభు త్వపరంగా ఆదుకోవాలి.

జైపూర్‌లో అదనంగా 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్

జైపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో అదనంగా మంజూరైన మరో 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి థర్మల్‌పవర్ ప్లాంట్ పరిధిలో ప్లాంట్‌కు సంబంధించిన శిలాఫలకం, హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాటు చేసే స్థలం, సమావేశ మందిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జైపూర్ ఎస్టీపీపీ ప్లాం ట్‌లో 9500 కోట్ల రూపాయల వ్యయంతో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ మంజూరైందన్నారు. విద్యుత్ ప్లాంటు పనులను రాష్ట్ర ప్రముఖులచే ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వనజారెడ్డి, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

వంద కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మందమర్రిటౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు నియోజకవర్గంలో వంద కోట్లకు పైగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి ఎనలేని కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నోముల ఉపేందర్‌గౌడ్, జిల్లా నాయకుడు సొత్కు సుదర్శన్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల కాలంలో అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వడంతో పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో సీఎం రేవంత్‌రెడ్డి నడిపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు, ఐదు మండలాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని కోటపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇతర పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు రమేష్, నర్సింగ్, శ్రీనివాస్, సంతోష్, మంద తిరుమల్, రాజు, పాల్గొన్నారు.

నిషేధిత పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నెన్నెల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిషేదించిన బీజీ-3 (గ్లైసిల్) పత్తి విత్తనాలు విక్రయించిన, కలిగిఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ అన్నారు. గతంలో నకిలీ విత్తనాల కేసుల నిందితుల ఇళ్లల్లో శుక్రవారం సోదాలు నిర్వహించారు. నకిలీ పత్తి విత్తన దందా చేసే వారి పూర్తి వివరాలు పోలీసుల వద్ద ఉన్నాయని, వారి కదలికలపై ప్రతినిత్యం నిఘా ఉంటుందన్నారు. గ్లైసిల్ పత్తి సాగుతో జీవవైవిద్యానికి ముప్పు వాటిల్లడంతో పాటు దిగుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట నెన్నెల ఎస్సై ప్రసాద్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదింటి కల సహకారం

రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి

లక్సెట్టిపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడిబిడ్డల కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. మండలంలోని కొత్తూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని ఆశపెట్టి పేద ప్రజలను నట్టేట ముంచిందన్నారు. అనంతరం ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో కలిసి భూమి పూజ చేసారు. ఈకార్యక్రమంలో ఆర్టీఏ డైరెక్టర్ అంకతి శ్రీనివాస్, ఎంపీడీవో సరోజ, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గోపతి రాజేష్, పాల్గొన్నారు.

ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాలలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా అరుణ్ కుమార్, కోశాధికారిగా మోజ్, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, అరుణ్‌కుమార్, సారయ్య, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్, వినోద్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాము, సూర్యనాయణ, లక్ష్మణ్, వెంకటేష్, సభ్యులుగా వెంకటేష్, రవీందర్, రాజేశ్వర్‌రావు, సతీష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీజేఎస్‌యూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సంపత్, సురేష్ పాల్గొన్నారు.

సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి

శ్రీరాంపూర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఎస్టీపీపీ పరిధిలోని ఆర్కే 5 రైల్వే సైడ్‌లో పనిచేస్తున్న పీడబ్ల్యూఐ పక్షాన పనిచేసే సూపర్‌వైజర్ కొన్ని రోజులుగా తమపై దూషణలకు దిగుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పని చెయ్యకపోతే వెళ్లిపోండి అంటూ దుర్భాషలాడుతున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా

మంచిర్యాల క్రైం, మార్చి21 (ఆంధ్రజ్యోతి): రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రయాణికులను ప్రమాదాల నుంచి కాపాడడమే ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. శుక్రవారం రోడ్డు సేఫ్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్ 63, ఎన్‌హెచ్ 363 రాష్ట్ర రహదారుల్లో 2022 నుంచి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు చనిపోయిన వారి వివరాలు ప్రమాదాలకు గల కారణాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు బ్లాక్‌స్పాట్‌లను గుర్తింపు తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీసు, సంబంధిత పోలీసు అధికారులకు సూచనలిచ్చారు. అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డుపై జరిగే ప్రమాదాలను గుర్తించేందుకు ఇన్ఫర్‌మేషన్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేర నియంత్రణలో ప్రధాన సీసీ కెమెరాల పాత్ర కీలకమన్నారు. స్నాచింగ్, రాబరి, గంజాయి, అక్రమ రవాణ, ఇతర చట్ట్యవ్యతిరేక కార్యాకలాపాలను నియంత్రించవచ్చునని, డ్యూటి సమయంలో సిబ్బంది, అధికారులు స్వీయ రక్షణతో పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా

బాల్య వివాహాలు అరికట్టాలి

భీమిని, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కాలవాలని సీడీపీవో స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం అంగన్వాడీ, పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాలపై, గుడ్ చట్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నంబరు 1098కు ఫోన్ చేసి బాల్య వివాహాలు ఆపాలని సూచించారు. బాలికలు శ్రద్ధగా చదువుకోని తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. గుడ్ చట్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, ఉచిత నిర్భంద విద్య, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సై విజయ్ కుమార్, సీడీపీవో స్వరూప, సూపర్‌వైజర్ విష్ణుప్రియ, కేజీబీవీ ప్రత్యేకాధికారి శారద, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రి చనిపోయిన బాధలోనూ..

పరీక్షకు హాజరైన విద్యార్థిని



పరీక్ష రాసేందుకు వస్తున్న శ్రీలత

కన్నెపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో తండ్రి చనిపోయిన బాధలోనూ ఓ విద్యార్థిని శుక్రవారం పదో తరగతి పరీక్షకు హాజరైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మంచర్ల శ్రీలత తండ్రి గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి చనిపోయిన బాధలోనూ విద్యార్థిని శ్రీలత శుక్రవారం పదో తరగతి పరీక్ష రాసింది. మనో ధైర్యంతో పరీక్షకు హాజరైన విద్యార్థిని శ్రీలతను ఎంఈవో రాము అభినందించారు.

నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

కాసిపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : అజోల విత్తన షెడ్లు, కోళ్ల ఫారాల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని డీఆర్‌డీవో కిషన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోమటిచేనులో ఈజీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అజోల విత్తన షెడ్లు, కోళ్ల ఫారాల షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మార్చి నెలాఖరులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం దేవాపూర్‌లోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ఈసీ మల్లేష్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన మెటీరియల్ సరఫరా చేయాలి

శ్రీరాంపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు నాణ్యమైన మెటీరియల్ సరఫరా చేయాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కంది కట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఎస్ఆర్‌పీ-3 గనిని సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. భూగర్భగనుల్లో పనిచేసే వారికి నాసిరకమైన వస్తువులు ఇవ్వడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, నాయకులు ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

అధికారులు వేధింపులు మానుకోవాలని నిరసన

కాసిపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : అధికారులు కార్మికులపై అధిక పనిభారం మోపుతూ వేధింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాసిపేట గని మేనేజర్ కార్యాలయం ముందు బైఠాయించి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాం మల్లేష్ మాట్లాడుతూ కాసిపేట 1వ గని డిప్యూటి మేనేజర్ వెంకటేశ్వర్లు కార్మికులపై అద నపు భారం మోపుతూ వేధింపులకు గురి చేస్తున్నాడని ఇది సరైంది కాదన్నారు. గురువారం ప్రీషిఫ్టుకు వచ్చిన కార్మికు డు శశి కాంత్‌పై పని ఒత్తిడి పెరగడం వల్లనే తీవ్ర అస్వస్తతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. అధికారులు అదనపు పనిభారం మోపుతూ మానసిక వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అలాగే డి ప్యూటి మేనేజర్ నిర్లక్ష్యం వల్ల సంస్థ నష్టపోతుందన్నారు. కాసిపేట 1వ టన్నెల్ మ్యాన్‌రైడింగ్ ఎరక్షన్ నిరుపయోగంగా మారిందని, 4 సీమ్ 7వ డీప్‌లో అధికారుల నిర్లక్ష్యం వల్ల 240 హెచ్‌పీ మోటారు నీటిలో మునిగి సుమారు రూ. 7 లక్షల వరకు అస్తి నష్టం జరిగిందన్నారు. అధికారులు ఈ విధానాలను మాను కోవాలని డిమాండ్ చేశారు. గని మేనేజర్ భూశంక రయ్య మాట్లాడుతూ ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, నాయకులు రాజేందర్, అశోక్, సంతోష్, శ్రీనివాస్, సంపత్, రఘువరన్, బాల్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.



గని మేనేజర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

ఏమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

నస్పూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) :ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా నస్పూర్ పట్టణం అంబేద్కర్ కాలనీలో గురువారం రాత్రి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నాయ కులు సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చుంచు శంకర్ వర్మ, ఇరుకుల్ల పురుషోత్తం, గద్దల బాలయ్య, నక్క అంజయ్య, మాడుగుల మహేష్, బచ్చల రమేష్, మనోజ్, ప్రశాంత్, అజయ్, జీవన్, వెంకటి, రాయమల్లు పాల్గొన్నారు.

దండేపల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లుపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలుపడంపై దండేపల్లి మండల ఎమ్మార్పీఎస్ మండల శాఖ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దండేపల్లిలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సంఘం నాయకులు క్షీరాభిషేకం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షులు చెన్నూర్ సమ్మయ్య మాట్లాడారు.

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన నవీన్‌కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు లింగంపల్లి బాపు, అట్రాసిటి జిల్లా కమిటీ సభ్యులు బచ్చల అంజన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, పాల్గొన్నారు.



నస్పూర్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న ఏమ్మార్పీఎస్ నాయకులు

ఘనంగా పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

మందమర్రిటౌన్, మార్చి21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దీపక్‌నగర్‌లో గల పోచమ్మతల్లి ఆలయ 28వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి విగ్రహానికి పంచామృతాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి పూజకార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మామిడి ముత్తయ్య, డాక్టర్ డి. రామయ్య, నల్లపు లింగయ్య, కొండి కనకయ్య, బర్ల రమేశ్, లింగయ్య, లింగస్వామి, సత్యనారాయణ, మహారాజుల సంపత్, పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

మందమర్రిరూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో రాజేశ్వర్ గ్రామస్తులకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు లబ్దిచేకూరు తుందని ఆయన సూచించారు. తహసీల్దార్ సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి విద్యాలత, ఎంపీవో, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విత్తన బంతుల తయారీ

దహెగాం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుంచవెల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వంశీ చారి ఆధ్వర్యంలో విద్యార్థులచేత శుక్రవారం విత్తన బంతులు తయారు చేశారు. ఇంట్లో తిని పడేసిన పండ్ల విత్తనాలను సేకరించి మట్టి ముద్దతు చేసి అందులో విత్తనాలు పెట్టి ఎండ బెడుతామవని అన్నారు. తొలకరి జల్లులు కురువగానే విత్తన బంతులను అటవీ ప్రాంతంలో, రోడ్లకి ఇరువైపులా పెడుతామని తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

దహెగాం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్, బీజేపీ నాయకులు ప్రభాకర్‌గౌడ్, అశోక్‌రావు, రాజు, సంజీవ్, సుఏష్‌గౌడ్, గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

షీటీం సేవలపై అవగాహన

తిర్యాణి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు షీటీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదర్భంగా షీ టీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంలకు ఎవరైనా గురైనట్లయితే వెంటనే షీ టీంను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా గ్రాం వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. హింస, ఈవ్ టీజింగ్‌కు గురైనట్లయితే 8712670564, డయల్ 100ను సంప్రదించాలని సూ చించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా ఎస్సై తిరుమల, శిరీష, ఏఎస్సై నారాయణ, పాఠశాల సిబ్బంది, షీటీం సభ్యులు స్వప్న, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో విభేదాలు

- సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిపై డీసీసీ అధ్యక్షుడి ఫిర్యాదు
- మంత్రి సీతక్క, ఎమ్మెల్సీపై ఆరోపణలు చేశారని లేఖ
- క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వినతి



కాగజ్‌నగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ జి చిన్నారెడ్డికి గురువారం డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్‌రావు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వారిలో తక్కువ ఓట్లు రావి శ్రీనివాస్‌కు వచ్చాయని, ఆయన ఒంటెత్తు పోకడలతో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందిని ఆరోపించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదన్నారు. పార్టీ, ప్రభుత్వంపై విమర్శలు చేయొద్దని ఆదేశించినా పట్టించుకోవం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన బీసీ కులగణనపై సర్వేపై జిల్లా సన్నాహన సమావేశం ఆసిఫాబాద్‌లో నిర్వహించగా, తనకు వ్యతిరేకంగా నినాదాలు కార్యకర్తలతో చేయించారని తెలిపారు. అలాగే ప్రజా పాలన వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనలేదని, మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ దండే విఠల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి పార్టీకి తీవ్రంగా నష్టం కలిగించారని పేర్కొన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ దండే విఠల్ ఇంటి వద్ద తన అనుచరులతో హంగామా సృష్టించారని అన్నారు. అక్రమ వాపారాలు చేస్తున్నారని మంత్రి సీతక్కపై సైతం ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రావి శ్రీనివాస్‌పై క్రమశక్షణ చర్యలు తీసుకుని, పార్టీ నుంచి తొలగించాలని విన్నవించారు.

పాత, కొత్త నాయకుల మధ్య..

పార్టీలో పాత, కొత్త నాయకుల మధ్య సయోధ్య కురదడం లేదు. సిర్పూరు నియోజకవర్గంలో 2018 ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్, బీఆర్ఎస్ నుంచి కోనేరు కోనప్ప, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ పోటీలో నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలీ వీయగా, సిర్పూరులో మాత్రం ప్రజలు బీజేపీ అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబుకు పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గ విస్తరణ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులే ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా ఉంటారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి కుమరం భీం జిల్లా ఇన్‌చార్జిగా మంత్రి సీతక్క పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం కోసం పట్టు ఉన్ననాయకులను చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ హయాంలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీగా ఎన్నికైన దండే విఠల్‌తో పాటు సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కూడా పార్టీలో చేర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కోనప్పను కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ కండువా కప్పి మంత్రి సీతక్క ఆహ్వానించారు. పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొంటూ తన క్యాడర్‌ను పెంచుకుంటూ ముందడగులు వేస్తున్నారు. ప్రభుత్వ పథకాల్లో ఎమ్మెల్సీకి ప్రాధాన్యం ఇస్తున్నారని, రావి శ్రీనివాస్ వర్గీయులు ఆరు నెలల క్రితం బహిరంగంగా ఆరోపణలు చేశారు. ఈ విషయాన్ని పక్కాగా తేల్చాలని కార్యకర్తలు రావి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల క్రితం కూడా రావి శ్రీనివాస్ కూడా మంత్రి సీతక్క తమను పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్సీ వ్యవహారంపై సైతం మండిపడ్డారు. దీంతో పార్టీతో పాటు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న రావి శ్రీనివాస్‌పై చర్యలకు డీసీసీ అధ్యక్షుడు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది.

ఎవరికివారు..

నియోజకవర్గంలో ఉన్న ముగ్గురు నాయకులు ఎవరికివారే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కోనేరు కోనప్ప, రావి శ్రీనివాస్ మధ్య బంధుత్వం ఉంది. ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో చేరిన కోనప్ప, రావి శ్రీనివాస్ ఒకే పార్టీ కోసం పని పని చేయాల్సి వస్తోంది. అంతుకు ముందు వారి మధ్య అంతగా సయోధ్య లేదని చెబుతున్నారు. అనంతరం కొన్ని రోజులకు ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దండే విఠల్ ఆధ్వర్యంలో పలువురు నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. తాము తిరస్కరించిన వారిని చేర్చుకుంటూ దండే విఠల్ పార్టీకి నష్టం కలిగిస్తన్నారని రావి శ్రీనివాస్ చెబుతు న్నారు. ఒకే పార్టీలో ముగ్గురు నేతలు తమ పట్టుకోసం యత్నిస్తుండడంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. ఎవరు ఏ కార్యక్రమం చేపట్టినా అందుకు హాజరు కాకపోడం పార్టీ శ్రేణులకు ఇబ్బందికరంగా మారింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయ కత్వం దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం



ఆసిఫాబాద్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



కెరమెరిలో పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థినులు



చింతలమానేపల్లిలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఆసిఫిబాద్/కాగజ్‌నగర్/కెరమెరి/సిర్పూర్(టి)/సిర్పూర్(యు)/చింతలమానేపల్లి/దహెగాం/బెజ్జూరు/పెంచికలపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాం తంగా ప్రారంభమయ్యాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎనిమిది కేంద్రాల్లో పది పరీక్షలు నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలో 1,655 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 11 మంది గైర్హాజరైనట్లు ఎంఈవో వాసాల ప్రభాకర్ తెలిపారు. సీఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. కెరమెరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 168 మంది పరీక్షకు హాజరయ్యారు. తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, ఎస్సై విజయ్‌కుమార్ కేంద్రాలను పరిశీలించారు. సిర్పూర్(యు)మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 107మంది విద్యార్థులు, మహగాంలో ఆశ్రమోన్నత బాలికల 129 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. తహసీల్దార్ ఉదయ్‌కుమార్ కేంద్రాలను పరిశీలించారు. చింతల మానేపల్లి మండలంలో 207 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరయ్యారని ఎంఈవో జయరాజు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి భారీ బందో బస్తు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. సిర్పూర్(టి) మండ లంలో 635 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరయ్యారని ఎంఈఓ వేణుగోపాలరావు తెలిపారు. దహెగాం ప్రభుత్వ ఉన్నత పాఠశా ల, కేజీబీవీ విద్యాలయాలో పరీక్షా కేంద్రాలను ఎంఈవో శ్రీనివాస్ పరిశీలించారు. ఎస్సై రాజు ఆధ్వ ర్యంలో బందో బస్తు ఏర్పాటు చేశారు. బెజ్జూరు రెండు పరీక్షలు కేంద్రాల్లో మొత్తం విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో సునీత తెలిపారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. పెంచికలపేట మండలంలో మొత్తం 148 మంది విద్యార్థులు పరీక్ష రాశారని సీఎస్ శివప్రసాద్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై కొమురయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



దహెగాంలో హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



సిర్పూర్(టి)లో పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు



పెంచికలపేట పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

తాగునీటి సమస్య రానివొద్దు

వాంకిడి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో ఉమర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ ప్రక్రియ నిరంతరం జరిగేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న నర్సరీలో పూర్తి స్థాయిలో జర్మినేషాన్ ఉండేలా చర్యలు చేపట్టాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

పెంచికలపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆల్బర్ట్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్‌తో కిసి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పని చేయాలని రోజు వారి వేతనం రూ.250 నుంచి రూ.300 వచ్చేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్ నర్సరీ నిర్వహణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో సతీష్ పాల్గొన్నారు.

పతకం సాధించిన కానిస్టేబుల్‌కు ఎస్పీ అభినందన

ఆసిఫాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల హరియాణ రాష్ట్రంలో నిర్వహించిన 73వ ఆల్ ఇండియా పోలీసు స్పోర్ట్స్ మీట్‌లో సెపక్ తక్రా చాంపియన్ షిప్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు టీం తరఫున పాల్గొని కాంస్య పతకం సాధించిన ఆసిఫాబాద్ స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ పొట్ట గోపిని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు శుక్రవారం అభినందించారు. ఆల్ ఇండియా పోలీసు స్పోర్ట్స్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా పోలీసు శాఖకే గొప్ప పేరు తీసుకు వచ్చిన కానిస్టేబుల్ గోపిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసు శాఖలో పని చేస్తున్న పోలీసు సిబ్బంది క్రీడలను ప్రోత్సహిస్తామని తెలిపారు.

కౌటాల పీహెచ్‌సీ తనిఖీ

కౌటాల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం రాత్రి నేషనల్ హెల్త్ మిషన్ పాపులేషన్ రీసెర్స్ సెంటర్ టీం హెడ్ డాక్టర్ వై రమణ ఆధ్వర్యంలో బృంద సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోజువారి ఓపీని పరిశీలించారు. జాతీయ వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాల అమలు పై ఆరా తీసారు. జిల్లాకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ నుంచి మరింత సహకారం అందేలా ప్రయత్నం చేస్తామని చెప్పారు. కలెక్టర్‌తో వైద్య సేవలు, డాక్టర్‌లు, సిబ్బంది నియామకంపై చర్చిస్తామన్నారు. వీరి తనిఖీ సందర్బంలోనే స్టాప్ నర్స్ నార్మల్ డెలివరి చేసింది. శిశువు ఆరోగ్యంగా ఉన్న విషయం తెలుసుకొని సభ్యులు నర్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో బృంద సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో సీతారాం, వైద్యులు పాల్గొన్నారు.



కౌటాల పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం సభ్యులు

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అందజేస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రె అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో గల పాత కలెక్టరేట్ భవనంలో శుక్రవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో 40 రోజుల పాటు కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 రోజుల పాటు కంప్యూటర్ శిక్షణ, టైప్ రైటింగ్ మెళకువలను అభ్యర్థులకు అందించారని చెప్పారు. శిక్షణలో పొందిన నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చకొని జీవితంలో నిలదొక్కుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రం సమన్వయకర్త సాయికుమార్, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే మాదిగలకు ఉన్నత స్థానం

తిర్యాణి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హయాంలోనే మాదిగలకు ఉన్నత స్థానమని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు అశోక్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టినందుకు శుక్రవారం మండల కేంద్రంలోని కుమరం భీం చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబు, సాగర్, వెంకటేశంగౌడ్, కుమార్, ఎల్లయ్య, వెంకటేశం, బాపు, అమర్, రవీందర్, ఆశయ్య, అంజయ్య, జె బఅంజయ్య పాల్గొన్నారు.

అరెస్టులు సరికాదు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. స్థానికంగా శుక్రవారం పలువురు నాయకులు మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 7.57 శాతం మాత్రమే నిధులు కేటాయించడాన్ని నిరిసిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో చిరంజీవి, తిరుపతి, అయ్యూబ్‌ఖాన్, మహ్మద్ తాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

కెరమెరి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పన్నులు వంద శాతం, కంపోస్టు తయారు, ఉపాధి హామీ పనుల, నర్సరీల్లో మొక్కల పెంపపం, తదితరాలపై సమీక్షించి సూచననలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజద్‌పాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల తనిఖీలు

కాగజ్‌నగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని పలు దుకాణాలపై ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసురాం ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిబంధను పాటించని పలు దుకాణాలపై కేసు నమోదు చేశారు.

25న వారసంత వేలం

కౌటాల, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కౌటాల గ్రామ పంచాయతీ ఆవరణలో వార, పశువుల సంత కోసం 25వ తేదీన వేలం పాట నిర్వహించనున్నామని ఎంపీడీవో ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు పాల్గొనాలని కోరారు.

24న తైబజార్..

సిర్పూర్(టి), మార్చి 21(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 24న వారసంతకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ, ఈవో తిరుపతి తెలిపారు. ఈ వేలం పాటలో ఆసక్తి గల వారు పాల్గొనాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిర్పూర్(టి), మార్చి 21(ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలం మాజీ ఎంపీటీసీ తుకారాం(38) గురువారం రాత్రి మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధిత కటుంబాన్ని పరామర్శించారు. స్వగ్రామంలో నిర్వహిం చిన అంత్యక్రియల్లో పాల్గొని కోనప్ప పాడే మోశారు. తుకారాం అంత్యక్రియల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిధులు లేక ఇబ్బందులు

సిర్పూర్(టి), మార్చి 21(ఆంధ్రజ్యోతి): పంచాయతీల నిర్వాహణకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినప్పటి నుంచి ప్రత్యేకాధికారులుగా విధులు నిర్వహిస్తూ సొంత డబ్బులను గ్రామ పంచాయతీ అయ్యే ఖర్చులను పెట్టుకుంటున్నామని, బిల్లులు మంజూరు కావడం లేదని ఎంపీడీవో సత్యనారాయణకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఇక నుంచి తాము విధులు నిర్వహిస్తామని, ఎలాంటి ఖర్చులు చేయబోమని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

సిర్పూర్(టి), మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఎస్సై కమలాకర్ అన్నారు. పదో తరగతి పరీక్షా కేంద్రం వద్ద శుక్రవారం తల్లిదండ్రులు వారి పిల్లలను పరీక్షా కేంద్రాలకు తీసుకు రాగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడంతో ఇటీవల మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 10 సంవత్సరాల బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్సై రాములు, సిబ్బంది ఉన్నారు.

అనారోగ్యంతో ఉన్నా పరీక్షకు హాజరు

కౌటాల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలంలో అనారోగ్యంతో ఉన్నా ఓ విద్యార్థి శుక్రవారం పదో తరగతి పరీక్షకు హాజరయ్యాడు. మండలంలోని ఓ విద్యాసంస్థలో పదో తరగతి చదువుతున్న శుభం అనే విద్యార్థికి పది రోజుల క్రితం అపెండిసైటిస్ ఆపరేషన్ నిర్వహించారు. వైద్యులు కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కానీ పదో తరగతి పరీక్షలు రాయకుంటే ఏడాది సమయం వృథా అవుతుందని భావించాడు. కౌటాల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో శుభం పరీక్ష రాశాడు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో నాణ్యత పాటించాలి



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

జైనూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో నాణ్యత పాటించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న ఆదర్శ ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంటన ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో మోహన్, ఏపీవో నగేష్ ఉన్నారు.